మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :261 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 19-02-2025 పేజీలు :4 వెల : 2రూ

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066




## రేవంత్‌కు రియల్‌ఎస్టేట్ తప్ప స్టేట్ గురించి పట్టదు...

రంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 18: తొందరలోనే స్టేషన్ ఘన్‌పూర్‌లో ఉపఎన్నిక రాబోతుందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెండ్ కేటీఆర్ సంచలన ప్రకటన చేశారు. మంగళవారం ఆమన్‌గల్‌లో బీఆర్‌ఎస్ నేతృత్వంలో రైతు మహాధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. రేవంత్ రెడ్డి కొండగల్‌కు వలసపోయారంటూ వ్యాఖ్యలు చేశారు. "రేవంత్ రెడ్డి అత్తగారి ఊరికి వచ్చినా... వారికి ఏమైనా చేశారా అని చూద్దాం అని వచ్చిన" అని తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో రైతు రారాజుగా ఉండేవాడని తెలిపారు. ఎవ్వరూ అప్పు అడిగే పరిస్థితి లేకుండే అని.. ప్రతీ సీజన్‌లో టింగ్ టింగ్‌మని రైతు బంధు పడేదన్నారు. కానీ.. రేవంత్ టింగ్ టింగ్ అనకుండా టకి టకీ పడతాయి అని అన్నారు కానీ ఎవ్వరికీ పడలేదని విమర్శించారు. 12 కాలాల పాటు 73 వేల కోట్లు రైతుల అకౌంట్‌లలో వేసిన ఘనుడు కేసీఆర్ అని చెప్పుకొచ్చారు. ఇప్పుడు రేవంత్ దొంగ మాటలు.. మోసం మాటలు చెప్పి మొండి చెయ్యి చూపారని మండిపడ్డారు. సోనియాగాంధీ జన్మదినం రోజు వరకు రుణమాఫీ అన్నారని.. రెండు జన్మదిన వేడుకలు అయిపోయాయన్నారు. 35 సార్లు ఢిల్లీ వెళ్లారని..35 పైసలు కూడా తెలంగాణకు తీసుకురాలేదని దుయ్యబట్టారు. రైతుల కుటుంబాలవి.. రేపో మాపో పుస్తెల తాడు బ్యాంక్ వాళ్ళు తీసుకుపోతారన్నారు. రైతుకు కులం మతం ఉండదన్నారు. 70 లక్షల రైతులకు బీఆర్‌ఎస్ రైతు బంధు వేశారని.. 73 వేల కోట్ల రూపాయలు అకౌంట్స్‌లో కేసీఆర్ వేశారని తెలిపారు. ప్రజలు మోసం చేస్తేనే నమ్ముతారని రేవంత్ రెడ్డి అన్నారన్నారు. ముఖ్యమంత్రి ఇన్ని తిట్లు తినంగా తానెప్పుడూ చూడలేదన్నారు.

## ఐదు నెలల్లో బీజేపీదే అధికారం

మంచిర్యాల, ఫిబ్రవరి 18: కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో మరో 5 నెలలు మాత్రమే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని జోస్యం చెప్పారు. ఆ తర్వాత బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు. మంగళవారం మంచిర్యాలలో బీజేపీ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విజిలెన్స్ విచారణ ముగిసినా బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను ఎందుకు అరెస్టు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. అలాగే డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా రేసు కేసులు ఎందుకు నీరుగారుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ అధిష్టానానికి బీఆర్‌ఎస్ పార్టీ ఏటీఎంలా మారిందన్నారు. న్యూఢిల్లీకి వెళ్లగానే.. కేసులన్నీ ఆగి పోతున్నాయని ఆయన వ్యంగ్యంగా పేర్కొన్నారు. 317 జీవో రద్దు కోసం కొట్లాడింది బిజేపీ పార్టీనేనని ఆయన తెలిపారు.




## రేషన్ కార్డులపై ప్రధాని మోదీ బొమ్మ ఉండాల్సిందే.. టీ-బీజేపీ డిమాండ్



తెలంగాణలో త్వరలో కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కొత్త కార్డుల జారీకి పలు నమూనాలను సైతం సీఎం రేవంత్ పరిశీలించారు. ఈ నేపథ్యంలో మరోసారి రేషన్ కార్డులపై ప్రధాని మోదీ బొమ్మ పెట్టాలనే డిమాండ్‌ను తెలంగాణ బీజేపీ నేతలు బలంగా వినిపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వమే స్వయంగా ఉచితంగా రేషన్ అందిస్తోందని.. అలాంటప్పుడు కేంద్ర ప్రభుత్వ అధినేత అయిన మోడీ బొమ్మ పెట్టాడానికి రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చిన అడ్డంకి ఏంటని పాలమూరు ఎంపీ డీకే అరుణ ప్రశ్నించారు. బరాబర్ రేషన్ కార్డులపై నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలని.. గత ఎన్నికల హామీల్లో భాగంగా మరో ఐదేళ్లు దేశంలో నిరుపేదలకు ఉచిత రేషన్ బియ్యం కేంద్ర సర్కారు అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వానికి రేషన్ బియ్యం పంపిణీలో ఎలాంటి వాటా లేదని స్పష్టం చేశారు.

2లో

## తెలంగాణ హైకోర్టులో తీవ్ర విషాదం.. కేసు వాదిస్తూనే గుండెపోటుతో న్యాయవాది మృతి!



మృత్యువు ఎప్పుడు ఏ రూపంలో వస్తుందో ఎవరూ చెప్పలేరు. రెప్పపాటులో ప్రాణం పోతుంది. %-% అప్పటిదాకా అందరితో సరదా ఉంటూ, కోర్టులో కేసు వాదిస్తున్నారు. ఇంతలోనే ఒక్కసారిగా కేసు వాదిస్తూనే కుప్పకూలిపోయాడు. హుటాహుటీన ఆసుపత్రికి తరలించినప్పటికీ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. ప్రముఖ న్యాయవాది పసునూరి వేణుగోపాల్ రావు మృతి చెందిన ఘటన తెలంగాణ హైకోర్టులో జరిగింది. తెలంగాణ హైకోర్టులో తీవ్ర విషాద ఘటన చోటు చేసుకుంది. మంగళవారం (ఫిబ్రవరి 18) హైకోర్టు 21వ కోర్టు హాల్‌లో న్యాయమూర్తి ముందు ఓ కేసులో తన వాదనలు వినిపిస్తున్నారు వేణుగోపాల్ రావు అనే న్యాయవాది. ఉన్నట్టుండి ఒక్కసారిగా ఛాతీలో నొప్పితో కుప్పకూలిపోయాడు. కేసు వాదిస్తూనే ఒక్కసారిగా కుప్పకూలిపోవడంతో, అక్కడే ఉన్న తోటి న్యాయవాదులు వెంటనే స్పందించి, హుటాహుటిన ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అయనను పరిశీలించించిన వైద్యులు.. వేణుగోపాల్ రావు అప్పటికే గుండెపోటుతో మృతి చెందినట్లు ప్రకటించారు.

2లో

## అర్ధరాత్రి నిర్ణయం సరికాదు...

### సీఈసీ ఎంపికపై రాహుల్

న్యూఢిల్లీ: భారత ప్రధాన ఎన్నికల కమిషన్‌గా జ్ఞానేశ్ కుమార్ ఎంపికైన కొద్ది గంటలకే ఎంపిక కమిటీలో సభ్యుడైన విపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. సీఈసీ ఎంపికపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై విచారణ జరుగుతుండగానే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హెూం మంత్రి అమిత్‌షా అర్ధరాత్రి వేళ నిర్ణయం తీసుకోవడం అగౌరవప్రదమైన చర్య అవుతుందన్నారు. సామాజిక మాధ్యమం "ఎక్స్" వేదికగా రాహుల్ తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. "సీఈసీ ఎంపిక కమిటీ సమావేశంలో మోదీ, అమిత్‌షాకు అభ్యంతరాల నివేదకను అందజేశాను.

2లో



## రేవంత్ ప్రతీ నిర్ణయం బూమరాంగే



ఖమ్మం జిల్లా, ఫిబ్రవరి 18: ఖమ్మం, వరంగల్, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బీజేపీ అభ్యర్ది సరోత్తం రెడ్డి ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది. ఈ ఎన్నికల ప్రచారంలో ఎంపీ ఈటెల రాజేందర్పాల్గొని ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు బీజేపీకి మద్దతు పలుకుతున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన ఎన్నికల హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. పీఆర్సీ ఏమైంది... డీఏలు ఏమయ్యాయని నిలదీశారు. సీపీఎస్ విధానంపై ఎటువంటి నిర్ణయం తీసుకున్నారని అడిగారు. గతంలో యూటీఎఫ్ అభ్యర్థిని గెలిపిస్తే ఓరిగింది ఏమీ లేదని విమర్శించారు. బీజేపీ పాలనలో దేశం సుభిక్షమని.. అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పరుగులు పెడుతోందన్నారు. ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీకి ఓటు వేస్తామని ఉపాధ్యాయులు చెబుతున్నారని తెలిపారు. ఉపాధ్యాయలకు అండగా ఉంటామని.. సమస్యల పరిష్కారానికి కొట్లాడతామని స్పష్టం చేశారు. కులాన్ని విస్మరించలేమని.. కుల గణన జరగాలన్నారు. కాంగ్రెస్‌కు నిజాయితీ, చిత్తశుద్ధి ఉంటే అధికారికంగా లెక్కలు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రతి నిర్ణయం బూమరాంగ్ అవుతోందన్నారు. 2011 జనాభా లెక్కలకు ఇప్పటి లెక్కలకు పొంతన లేకుండా చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. ప్రజల జీవితాలతో ఆడుకోవద్దని.. డ్రామా కంపెనీలా చేయవద్దని హితవుపలికారు.

## కేసీఆర్ హయాంలో నేరాలు చేయాలంటే వెన్నులో వణుకు పుట్టేది : ఎమ్మెల్సీ కవిత



సూర్యాపేట : కేసీఆర్ హయాంలో మహిళలపై నేరాలు చేయాలంటే వెన్నులో వణుకుపుట్టేది అని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత తెలిపారు. కానీ ఇప్పుడు రాష్ట్రంలో మహిళలకు భద్రత లేని పరిస్థితి ఏర్పడిందని కవిత మండిపడ్డారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా

2లో

## మీకు ముందుంది మృత్యుకుంభ్..



న్యూఢిల్లీ: ప్రయాగ్‌రాజ్‌లో కనీవినీ ఎరుగని రీతిలో జరుగుతున్న మహాకుంభ్‌ను 'మృత్యుకుంభ్'గా సంబోధిస్తూ అసెంబ్లీలో తీవ్ర వ్యాఖ్యలు చేసిన పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పై విమర్శలు వెల్లువెత్తున్నాయి. బీజేపీతో పాటు పలు హిందూ ధార్మిక సంస్థలు మమత వ్యాఖ్యలను ఖండిస్తున్నాయి. మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలపై అఖిల్ భారతీయ సంత్ సమితి తీవ్ర ఆక్షేపణ తెలిపింది. మమతా బెనర్జీ రాజకీయ ఆశలకు రాబోయే పశ్చిమబెంగాల్ ఎన్నికలే చివరివవుతాయని హెచ్చరించింది. పశ్చిమబెంగాల్, జారా?ండ్, బీహార్, ఒడిశా హిందువులంతా మహాకుంభ్ అమృత స్నానాలకు తరలివచ్చారని, ఇంత పెద్దఎత్తున మహాకుంభ్‌రకు వస్తుండటంతో సహజంగానే మమతకు దిక్కుతోచడం లేదని అఖిల్ భారతీయ సంత్ సమితి చీఫ్ స్వామి జితేంద్రానంద సరస్వతి వ్యాఖ్యానించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలు ఆమె రాజకీయ ఆకాంక్షలకు 'మృత్యుకుంభ్' అవుతాయని హెచ్చరించారు.

# రేషన్ కార్డులపై ప్రధాని మోదీ బొమ్మ ఉండాల్సిందే.. టీ-బీజేపీ డిమాండ్

గతంలో మార్కెట్లో 35 రూపాయల విలువైన బియ్యాన్ని కేంద్రం వాటా 29 రూపాయలు.. రాష్ట్ర ప్రభుత్వం 5 రూపాయలు, లబ్ధిదారుని వాటా రూపాయి చొప్పున విభజించేవారు. అలా రూపాయికి కిలో రేషన్ బియ్యం అందేవి. కానీ కరోనా కాలం నుంచి కేంద్ర ప్రభుత్వం పేదలకు ఉచితంగా రేషన్ బియ్యం అందించాలన్న సంకల్పంతో ఫ్రీగా పంపిణీ చేస్తోంది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వాల వాటా లేదని ఎంపీ డీకే అరుణ అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలోనూ కేంద్రం నిధులు ఇస్తే వీళ్లు పేర్లు పెట్టుకుంటున్నారని.. ప్రధానమంత్రి ఆవాస్ యోజన్ పేరు మీదనే పేదలకు ఇళ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. కులగణనలో పాల్గొనేది లేదు –డీకే అరుణ రాష్ట్ర ప్రభుత్వం కులగణన కోసం చేపట్టిన కుటుంబ సర్వేలో పాల్గొనలేదని ఎంపీ డీకే అరుణ స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధిగా ఉన్న తన కుటుంబ వివరాలు , కులం అందరికీ తెలిసిందేనని దానికి సర్వే ఎందుకు అన్నారు. ఇంట్లోని సభ్యుల వివరాలు, కులం వరకు సరిగా ఉన్నా ఏ పార్టీ, ఎన్ని ఆస్తులు ఉన్నాయన్న ప్రత్యేక వివరాలు దేనికని అరుణ ప్రశ్నించారు. తన ఆస్తుల అఫిడవిట్ ఎన్నికల కమిషన్ పబ్లిక్ డొమైన్ లో ఉంచిందని స్పష్టం చేశారు. కులగణనలో పాల్గొనని వారిని సామాజిక బహిష్కరణ చేయాలన్న సీఎం రేవంత్ వ్యాఖ్యలపై డీకే అరుణ ఫైర్ అయ్యారు. సామాజిక బహిష్కరణ చేయడానికి ఆయన ఎవరు.. ఆయనకు ఉన్న అర్హత ఎంటని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డిని రాష్ట్ర బహిష్కరణ చేసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయంటూ అరుణ మండిపడ్డారు.

# కేసీఆర్ హయాంలో నేరాలు చేయాలంటే వెన్నులో వణుకు పుట్టేది : ఎమ్మెల్సీ కవిత

సమావేశంలో కవిత మాట్లాడారు. 14 నెలల్లో 30 సార్లు ఢిల్లీ వెళ్ళిన సీఎం రేవంత్ రెడ్డి అని కవిత పేర్కొన్నారు. ఎవరు ఏమనుకున్నా ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పెద్దల కాళ్లు పట్టుకుంటా అన్నట్లుగా సీఎం వ్యవహరిస్తున్నారు. ఏ ఒక్క అంశంపై ముఖ్యమంత్రి ఆలోచన చేయకుండా పాలిస్తున్నారు. మహిళలకు ఒక్క కార్యక్రమాన్ని కూడా చేయని కాంగ్రెస్ ప్రభుత్వం. మహిళల అంశాలపై ముఖ్యమంత్రి కనీసం ఒక సమీక్ష చేయలేదు. మహిళలకు ప్రభుత్వం ఏమి చేయలేదు. చర్చలకు రావాలని ప్రభుత్వ పెద్దలకు సవాలు చేస్తున్నాను. కేసీఆర్ హయాంలో మహిళలకు పెద్దపీట వేశాం. మహిళా అభివృద్ధి, సంక్షేమం కోసం కేసీఆర్ ఎంతో కృషి చేశారని కవిత గుర్తు చేశారు.మతకల్లోలం లేని ప్రాంతం లేదు రాష్ట్రంలో. కాంగ్రెస్ పార్టీ పాలనలో శాంతి భద్రతల సన్నగిల్లాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు ఏ వర్గానికి కాంగ్రెస్ చేసిందేమీ లేదు. ఎస్సీ వర్గీకరణ కోసం కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎస్సీ, బీసీల జనాభాను తక్కువ చేసి చూపిస్తున్నది. గందరగోళం.. కాకిలెక్కలతో రేవంత్ రెడ్డి కాలం వెల్లదీస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ గల్లా పట్టుకొని అడిగితే రైతు రుణమాఫీని ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఎవరికీ సంపూర్ణంగా రుణ మాఫీ కాలేదు. రైతుభరోసా ఒక్కో గ్రామంలో సగం మంది రైతులకు కూడా రాలేదు అని కవిత తెలిపారు.

# సైబర్ నేరాల నియంత్రణ కోసం 1930 టోల్ ఫ్రీ నంబర్ పై అవగహన అవసరం : సీఎం రేవంత్ రెడ్డి

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : దేశంలోనే సైబర్ సేఫ్టీలో తెలంగాణను నంబర్ వన్‌గా నిలపడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హెచ్ఐసీసీలో నిర్వహించిన 'షీల్డ్ 2025' సదస్సులో ఆయన మాట్లాడారు. డిజిటల్ సేఫ్టీ, ఫ్యూచర్ గురించి చర్చించేందుకు నిర్వహించిన షీల్డ్-2025 కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. మొదటిసారి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ హైదరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్‌ను అభినందిస్తున్నట్లు సీఎం రేవంత్ చెప్పారు.దేశంలో సైబర్ నేరగాళ్లు గత సంవత్సరం రూ. 22,812 కోట్లు దోచుకున్నారని ఒక అంచనా, ఇది మన ఆర్థిక వ్యవస్థ, పౌరులకు ముప్పు.. అని సీఎం రేవంత్ తెలిపారు. ప్రస్తుత రోజుల్లో ఫేక్ న్యూస్ కూడా మరో ప్రధానమైన ముప్పు అని అన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు సమాచారంతో సమాజంలో గందరగోళం ఏర్పడుతుందని చెప్పారు. తెలంగాణలో ప్రత్యేకమైన




సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేశాం. సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారు. గతేడాది సైబర్ నేరాల దర్యాప్తు కోసం కొత్తగా 7 పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేశాం. ఒకప్పుడు ఇంట్లో చొరబడి మాత్రమే




దోపిడీలు చేసేవారు. ఇప్పుడు దొంగలు ఎక్కడో ఉండి.. మన సొమ్ము దొంగిలిస్తున్నారు. నేరం ఎక్కడి నుంచి ఎవరు చేశారో కనుక్కోవడం పెద్ద సవాలుగా మారింది. నేరాల శైలి మారుతోంది. వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రజలు, ప్రభుత్వం మారాలి " అని అన్నారు. నేరం జరిగిన తర్వాత పట్టుకోవడం కాదు.. నేరం జరగకుండా నిరోధించేలా సైబర్ క్రైమ్ విభాగాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.తెలంగాణను సెక్యూరిటీ బిజినెస్ హబ్‌గా మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. 1930నంబర్ ను అందరికీ షేర్ చేయాలని ప్రతీ ఒక్కరినీ కోరుతున్నట్లు చెప్పారు. డిజిటల్ సేఫ్టీ, ఫ్యూచర్ గురించి చర్చించేందుకు ఇవాళ షీల్డ్ 2025ని నిర్వహించుకుంటుమన్నారు. మొదటిసారి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్కు అభినందనలు తెలిపారు. సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారని, గత సంవత్సరం సైబర్ నేరాల దర్యాప్తు కోసం కొత్తగా 7 పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ఒకప్పుడు ఇంట్లో చొరబడి మాత్రమే దోపిడీలు చేసేవారని, ఇప్పుడు దొంగలు ఎక్కడో ఉండి మన సొమ్ము దొంగిలిస్తున్నారని అన్నారు. నేరం ఎక్కడి నుంచి ఎవరు చేశారో కనుక్కోవడం పెద్ద సవాలుగా మారిందని, నేరాల శైలి మారుతోందని, వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రజలు, ప్రభుత్వం మారాలని వివరించారు. పూర్తిస్థాయిలో పనిచేసే సైబర్ సెక్యూరిటీ బ్యూరో, పౌరులను రక్షించడానికి అంకితమైన సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ ఉన్న అతికొద్ది రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి. తెలంగాణను సైబర్ సేఫ్ స్టేట్ గా మార్చేందుకు మనమంతా కలిసి పని చేద్దాం అని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. సైబర్ క్రైమ్ నియంత్రణలో తెలంగాణను దేశానికే రోల్ మోడల్‌గా తీర్చి దిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ,"సాంకేతికతతో మరిన్ని అవకాశాలు లభిస్తాయని, అయితే దానితో కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయని అన్నారు. ర్యాన్సమ్‌వేర్, డీప్‌ఫేక్, మాల్‌వేర్ వంటివి ఆందోళన కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సాంకేతికత 2 వైపులా పదును ఉన్న కత్తిలాంటిదని, సైబర్ దాడుల వల్ల ఎన్నో వ్యవస్థలు దెబ్బతింటున్నాయని వెల్లడించారు. ఇటీవల ఎయిమ్స్‌పై సైబర్ దాడి జరిగిందని, అమెరికాలో జరిగిన సైబర్ దాడితో విమాన రాకపోకలు స్తంభించాయని గుర్తు చేశారు. సైబర్ నేరాల వల్ల ఏటా రూ. 15 వేల కోట్లను భారత్ నష్టపోతోందని అన్నారు.

# తెలంగాణ హైకోర్టులో తీవ్ర విషాదం.. కేసు వాదిస్తూనే గుండెపోటుతో న్యాయవాది మృతి!

ఈ హఠాత్తు పరిణామంతో తెలంగాణ హకోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు షాక్ అయ్యారు. కేసు వాదిస్తూనే ప్రాణాలు కోల్పోయిన అడ్వకేట్ వేణుగోపాల్ రావు మృతితో తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఈ నేపథ్యంలోనే సంతాప సూచకంగా హైకోర్టులోని అన్ని బెంచ్‌లలో విచారణ నిలిపివేశారు న్యాయమూర్తులు. అన్ని కోర్టుల్లో విచారణలు ఫిబ్రవరి 19వ తేదీకి వాయిదా వేశారు.కాగా.. ఇటీవల గుండెపోటు.. ఎప్పుడు ఎక్కడ ఎలా ఎందుకు వస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. వృద్ధులకే కాదు నడివయస్కులకు, యువతతో పాటు చిన్నపిల్లలు కూడా ఈ గుండెపోటుతో పిట్టల్లా రాలిపోతున్నారు. కూర్చొన్న చోటే కూర్చుకున్నట్టుగానే.. నిలబడి ఉంటే అక్కడే.. డ్యాన్స్ చేస్తూ చేస్తూనే.. ఇలా ఎక్కడివాళ్లు అక్కడే.. క్షణాల్లో కుప్పకూలిపోయి ప్రాణాలు వదిలేస్తున్నారు. అప్పటివరకు ఎంతో యాక్టివ్‌గా ఉండి.. ఉన్నట్టుండి ప్రాణాలు వదిలేస్తుండటం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది.

# అర్ధరాత్రి నిర్ణయం సరికాదు... సీఈసీ ఎంపికపై రాహుల్

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జాతి నిర్మాతల సిద్ధాంతాలకు కట్టుబడటం, ప్రభుత్వాన్ని జవాబుదారీని చేయాల్సిన బాధ్యత ఒక ప్రతిపక్ష నేతగా తనకు ఉందని రాహుల్ చెప్పారు. కమిటీ కూర్పు, ప్రక్రియను సుప్రీంకోర్టులో సవాలు చేస్తూ వేసిన పిటిషన్‌పై మరో 48 గంటల్లోనే విచారణ జరగాల్సి ఉండగా రాత్రికి రాత్రి ప్రధాని, హోం మంత్రి నిర్ణయం తీసుకోవడం సరికాదని అన్నారు. కాగా, కాంగ్రెస్ పార్టీ సైతం సోమవారంనాడు ఇదే రకమైన డిమాండ్ చేసింది. సీఈసీ ఎంపిక ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై ఈనెల 19న తుది తీర్పు రానుందనీ, అంతవరకూ సీఈసీ నియామక ప్రక్రియను వాయిదా వేయాలని ఆ పార్టీ కోరింది. అయితే, యథాప్రకారం భారత ఎన్నికల సంఘం నూతన సారథిగా జ్ఞానేష్ కుమార్, ఎలక్షన్ కమిషనర్‌గా వివేక్ జోషి పేర్లను త్రిసభ్య కమిటీ ఖరారు చేసింది. ఆ పేర్లను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కమిటీ పంపగా ఆమె వెంటనే ఆమోదించారు. కార్యనిర్వాహక వర్గం జోక్యం లేని స్వతంత్ర ఎలక్షన్ కమిషన్‌లో ఎన్నికల సంఘం కమిషనర్, ప్రధాన ఎన్నికల కమిషన్‌ను ఎంపిక చేసే ప్రక్రియ కీలకం. ఎంపిక కమిటీ నుంచి సీజేఐను తొలగించడం ద్వారా మోదీ ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించింది. ఇది ఎన్నికల ప్రక్రియ సమగ్రతపై లక్షలాది మంది ఓటర్ల ఆందోళనకు కారణమవుతోంది" అని రాహుల్ అన్నారు.

# పూర్తి స్థాయిలో కుల గణన సర్వే నిర్వహించాలి - బీసీ కమిషన్ సభ్యురాలు బాల లక్ష్మీ





మేడ్చల్, మేడిపల్లి ఫిబ్రవరి 18 (నమస్తే హైదరాబాద్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేను పూర్తి స్థాయిలో నిర్వహించి, క్షేత్ర స్థాయిలో ఖచ్చితమైన వివరాలను పొందుపరచాలని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యురాలు బాల లక్ష్మీ సూచించారు. మంగళవారం మేడ్చల్ నియోజకవర్గం పీర్జాదిగూడ కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ కులగణన సర్వేలో పాల్గొనని వారు మరియు సర్వే పై ఆసక్తి చూపని వారిని గుర్తించి వారికి అవగాహన కల్పించి మళ్లీ వారిని సర్వే చేయాలని సూచించారు, ఎనుమరేటర్లు సర్వేను సమగ్రంగా పూర్తి చేయడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కుల గణన సర్వే ప్రత్యేక కౌంటర్ ను సందర్శించి కుల గణన ప్రొఫార్మాలను పరిశీలించారు, ఈ సర్వే ద్వారా ప్రభుత్వం నిర్దిష్ట గణాంకాలను సేకరించి, భవిష్యత్తు అభివృద్ధి కార్యక్రమాలను రూపుదిద్దుకునే అవకాశం ఉంటుందని ఆమె వివరించారు. ఈ సమావేశంలో మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ త్రిశేశ్వర్ రావు, మేడ్చల్ జిల్లా బీసీ డెవలప్మెంట్ అధికారి ఝాన్సీ, మున్సిపల్ అధికారులు, ఎనుమరేటర్లు, వార్డ్ అధికారులు పాల్గొన్నారు.



# అరెరే.. క్రేజీ కాంబో మిస్సయ్యిందే..

కోలీవుడ్ ఇండస్ట్రీలోని టాప్ హీరోలలో విజయ్ సేతుపతి ఒకరు. వైవిధ్యమైన పాత్రలు.. విభిన్నమైన సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. హీరోగానే కాకుండా విలన్ పాత్రలలోనూ నటించి మెప్పించాడు. చివరగా విడుదల 2 చిత్రంలో కనిపించాడు. చివరగా విడుదల 2 చిత్రంలో కనిపించాడు. వెట్రిమారన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో వాతియార్ పాత్రలో కనిపించాడు. ఈ సినిమా తర్వాత మరిన్ని చిత్రాల్లో నటిస్తున్నాడు. అలాగే విజయ్ సేతుపతి నటిస్తోన్న సినిమాలు ఇప్పుడు శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్నాయి. ఇదంతా పక్కన పెడితే ఇటీవల ఒక ప్రైవేట్ కళాశాలలో జరిగిన కార్యక్రమానికి హాజరయ్యారు విజయ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అజిత్ తో కలిసి నటించే అవకాశాన్ని కోల్పోయాడనే రూమర్స్ పై స్పందించారు.విజయ్ సేతుపతి ఒక ప్రైవేట్ కళాశాల కార్యక్రమానికి హాజరైనప్పుడు విద్యార్థులు ఆయనను చాలా ప్రశ్నలు అడిగారు. మీరు నటుడు అజిత్ తో తదుపరి సినిమాల్లో ఎప్పుడు నటిస్తారు? అని అడిగినప్పుడు, నటుడు విజయ్ సేతుపతి, "చాలా మంది నన్ను ఈ ప్రశ్న అడిగారు. "ఇది మంచి సమయంలో జరుగుతుందని నేను ఆశిస్తున్నాను" అని అన్నారు. ఆ విషయం ముందే జరగాల్సి ఉంది, కానీ ఏదో కారణం చేత అది జరగలేదు. నటుడు విజయ్ సేతుపతి కూడా త్వరలో నటుడు అజిత్ తో కలిసి నటించాలని ఆశిస్తున్నట్లు చెప్పారు



విజయ్ సేతుపతి ప్రస్తుతం అజ్, ట్రైన్ అనే రెండు చిత్రాల్లో నటిస్తున్నారు. అలాగే, ఈ చిత్రానికి ముందు వచ్చిన గాంధీ టాక్స్ చిత్రం నిర్మాణ జాప్యం కారణంగా వాయిదా పడింది. ప్రస్తుతం ఆయన దర్శకుడు అరుముగ కుమార్ దర్శకత్వం వహించిన ఆస్ చిత్రంలో నటిస్తున్నారు.ఈ సినిమా షూటింగ్ పూర్తయి, పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి.

# నాకు నమ్మకం లేదు దొర! సొంత జట్టు గెలుపుపై పాక్ మాజీ క్రికెటర్ హాట్ కామెంట్స్..

ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ప్రపంచంలోని అత్యుత్తమ ఎనిమిది జట్లు టైటిల్ కోసం పోటీ పడనున్నాయి. అయితే, ఈసారి పాకిస్తాన్ జట్టు ఫామ్ లో లేకపోవడంతో వారి సెమీఫైనల్ అవకాశాలపై అనుమానాలు నెలకొన్నాయి. స్వదేశంలో జరిగిన ట్రై-సిరీస్ ఫైనల్లో ఓటమి చెందిన పాకిస్తాన్ జట్టు, ఆటగాళ్ల ప్రదర్శనలో నిలకడ లేకపోవడం వల్ల బలహీనంగా కనిపిస్తోంది. మరోవైపు, వన్డే ప్రపంచకప్ విజేత ఆస్ట్రేలియా కీలక ఆటగాళ్ల గాయాలతో కొట్టుమిట్టాడుతోంది, అలాగే టీ20 ప్రపంచకప్ ఛాంపియన్స్ భారతదేశం తమ ప్రధాన బౌలర్ జస్ప్రీత్ బుమ్రా లేకుండానే టోర్నమెంట్‌లో అడుగుపెడుతోంది.పాకిస్తాన్ జట్టు యొక్క సెమీఫైనల్ అవకాశాలను పరిశీలిస్తూ, మాజీ క్రికెటర్, మాజీ సెలెక్టర్ కమ్రాన్ అక్మల్, పాకిస్తాన్ బౌలింగ్ దళంలో తీవ్ర సమస్యలున్నాయని, ముఖ్యంగా వారి స్పిన్నర్లలో లోపం ఉందని పేర్కొన్నారు. బౌలర్లు, ఓపెనర్లు ఇబ్బంది పడుతుండగా, సెలెక్టర్లు, కెప్టెన్ నిర్ణయాలు సరిగ్గా తీసుకున్నారా అనే సందేహం తనకు ఉందని ఆయన వ్యాఖ్యానించారు. అక్మల్ తన విశ్లేషణలో, సెమీఫైనల్స్‌కు భారతదేశం, న్యూజిలాండ్, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా జట్లు చేరతాయని అంచనా వేశారు. ఐదుగురు కీలక ఆటగాళ్ల గాయాల కారణంగా ఆస్ట్రేలియా బలహీనంగా మారిందని, కానీ పాకిస్తాన్ జట్టును ఎంపిక చేసిన విధానం సరిగ్గా లేదని అభిప్రాయపడ్డారు. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ క్రికెట్ అనుభవం తక్కువగా ఉండటంతో, అతను తీసుకున్న నిర్ణయాలు సరైనవా అనే ప్రశ్నలు తలెత్తాయని వ్యాఖ్యానించారు.భారతదేశం-పాకిస్తాన్ మధ్య క్రికెట్ పోటీ గురించి మాట్లాడుతూ, రెండు దేశాల మధ్య మ్యాచ్‌లు జరగకపోవడం అభిమానులను నిరాశ పరుస్తోందని అక్మల్ తెలిపారు. గతంలో భారత జట్టు 2004, 2006లో పాకిస్తాన్‌లో పర్యటించిందని, 2008 ఆసియా కప్ కోసం కూడా పాకిస్తాన్‌లో ఆడిందని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం పరిస్థితులు మారిపోయాయని, భవిష్యత్తులో ఈ రెండు దేశాల మధ్య క్రికెట్ సిరీస్‌లను చూడటం అభిమానులకు సాధ్యం అవుతుందా అనే అనుమానం ఉందని వ్యాఖ్యానించారు.
పాకిస్తాన్ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 జట్టును ప్రకటించింది, అందులో మహ్మద్ రిజ్వాన్ (కెప్టెన్), బాబర్ ఆజం, ఫఖర్



జమాన్, కమ్రాన్ గులాం, సౌద్ షకీల్, తయ్యబ్ తాహిర్, ఫహీమ్ అష్రఫ్, ఖుష్దిల్ షా, సల్మాన్ అలీ అఘా, ఉస్మాన్ షాహమ్ ఖాన్, అబ్రర్ షాహమ్, షాహిన్ అఫ్రిది, హరీస్ రౌఫ్, నసీమ్ షా, హసన్ అలీ వంటి కీలక ఆటగాళ్లు ఉన్నారు.
2025 ఛాంపియన్స్ ట్రోఫీ భారతదేశం, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికాల మధ్య ప్రధాన పోటీగా మారే అవకాశముంది. అయితే పాకిస్తాన్ జట్టు తక్కువ అవకాశాలున్నా, వారి ప్రదర్శన ఎలా ఉంటుందో చూడాల్సిందే.

# యూరిక్ యాసిడ్? ఎక్కువై ఇబ్బందిపడుతున్నారా..?

రక్తంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగితే కీళ్ల నొప్పులు వస్తాయి. ముఖ్యంగా కీళ్లలో యూరిక్ యాసిడ్ స్ఫటికాలు పేరుకుపోయి తీవ్రమైన నొప్పిని కలిగిస్తాయి. దీనినే గౌట్ అని కూడా అంటారు. కిడ్నీలో రాళ్లు ఏర్పడటానికి కూడా యూరిక్ యాసిడ్ కారణం కావచ్చు. ఇది కిడ్నీ వ్యాధులకు దారి తీస్తుంది. గుండె జబ్బులు కూడా యూరిక్ యాసిడ్ పెరగడం వల్ల వస్తాయి. యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉంటే రక్తపోటు పెరుగుతుంది. ఇది గుండెకు హాని చేస్తుంది. అందుకే యూరిక్ యాసిడ్‌ను అదుపులో ఉంచడం చాలా ముఖ్యం. యూరిక్ యాసిడ్ సమస్య ఉన్నవారు కొన్ని రకాల ఆహారాలకు దూరంగా ఉండాలి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.సీఫుడ్‌సార్డినెస్, రొయ్యలు, పీతలు లాంటి సీఫుడ్‌లో ప్యూరిన్‌లు ఎక్కువగా ఉంటాయి. ఇవి యూరిక్ యాసిడ్‌ను పెంచుతాయి. కాబట్టి వీటిని తినకూడదు.కూల్ డ్రింక్స్‌కూల్ డ్రింక్స్ లలో ప్యూరిన్‌లు తక్కువగా ఉన్నా.. వాటిలో ఫ్రక్టోజ్ అనే చక్కెర ఎక్కువ ఉంటుంది. ఇది శరీరంలో యూరిక్ యాసిడ్‌ను పెంచుతుంది. పప్పులుపప్పులు ప్రోటీన్ ఉన్న ఆరోగ్యకరమైన ఆహారమే అయినా.. ప్రోటీన్ యూరిక్ యాసిడ్‌ను పెంచుతుంది. కాబట్టి పప్పులు కూడా తక్కువగా తినాలి.మద్యంయూరిక్ యాసిడ్ సమస్య ఉంటే మద్యం తాగకూడదు. ఆల్కహాల్ యూరిక్ యాసిడ్ స్థాయిలను పెంచడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఆల్కహాల్ కిడ్నీలు యూరిక్ యాసిడ్‌ను ఫిల్టర్ చేయుసుండా చేస్తుంది.కూరగాయలుజిబచ్చలికూర, క్యాబేజీ, పుట్టగొడుగులు లాంటి కూరగాయలలో ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉన్నవారు ఈ కూరగాయలు తక్కువగా తినాలి.మాంసంమాంసంలో యూరిక్ యాసిడ్‌ను పెంచే ప్యూరిన్‌లు ఎక్కువగా ఉంటాయి. అందుకే యూరిక్ యాసిడ్ సమస్య ఉన్నవారుమాంసాహారానికి దూరంగా ఉండాలి. యూరిక్ యాసిడ్ సమస్య ఉన్నవారు పైన చెప్పిన ఆహారాలకు దూరంగా ఉండాలి. అలాగే డాక్టర్ సలహా మేరకు మందులు వాడాలి. ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం కూడా చాలా ముఖ్యం. నీళ్లు ఎక్కువగా తాగడం, వ్యాయామం చేయడం వల్ల యూరిక్ యాసిడ్‌ను నియంత్రించవచ్చు.



# ఆ కార్ల ఎగుమతుల్లో మనమే కింగ్..

భారత దేశంలో 1999లో మొదలైన హ్యుందాయ్ ప్రస్థానం నేటికీ విజయవంతంగా కొనసాగుతోంది. ఇక్కడి నుంచి దాదాపు 60 దేశాలకు కార్లను ఎగుమతి చేస్తోంది. ఇలా ఇప్పటి వరకూ 3.7 మిలియన్లకు పైగా కార్లను రవాణా చేసింది. హ్యుందాయ్ కార్లకు ప్రపంచ వ్యాప్తంగా ఎందరో అభిమానులు ఉన్నారు. ఆధునిక టెక్నాలజీ, లేటెస్ట్ ఫీచర్లు, అనుకూల ధర కలిగిన ఈ కార్ల విక్రయాలు మార్కెట్ లో జోరుగా సాగుతున్నాయి. ముఖ్యంగా ఐ10 విభాగంలోని ఐ10, గ్రాండ్ ఐ10, గ్రాండ్ ఐ10 నియోస్ కార్లు మన దేశం నుంచి దాదాపు 1.5 మిలియన్ల యూనిట్లకు పైగా ఎగుమతి అయ్యాయి. అలాగే వెర్నా, వెర్నా ట్రాన్స్ ఫార్మ్, ఫ్లూడిక్ తదితర వెర్నా విభాగానికి చెందిన 5 లక్షల యూనిట్లు తయారయ్యాయి. 2024లో ఎక్స్ టర్ మైక్రో ఎస్ యూవీ ఎగుమతులను కంపెనీ ప్రారంభించింది. క్రెటా, అల్కాజార్, వెర్నా, ఎక్స్ టర్, ఐ10 తదితర అనేక మోడళ్లు ఇక్కడి నుంచి విదేశాలకు ఎగుమతి అవుతున్నాయిసుమారు 25 ఏళ్లలో భారత్ నుంచి దాదాపు 150కి పైగా దేశాలకు కార్లను సరఫరా చేసినట్టు హ్యుందాయ్ కంపెనీ తెలిపింది. ఈ సంస్థకు తమిళనాడులో తయారీ కేంద్రాలు ఉన్నాయి. దక్షిణ కొరియా వెలువల ఈ కంపెనీకి అతి పెద్ద ఎగుమతి దారుగా మన దేశం మారింది. ఇటీవలే దక్షిణాఫ్రికాకు ఎక్స్ టర్ మోడల్ ఎగుమతులు మొదలయ్యాయి. అక్కడి మార్కెట్ లో భారత్ తయారు చేసిన ఎనిమిదో వాహనంగా ఎక్స్ టర్ గుర్తింపు పొందింది. భారత దేశం నుంచి ప్రయాణికుల వాహనాలను ఎగుమతి చేసే అతి పెద్ద సంస్థగా హ్యుందాయ్ మోటారు ఇండియా నిలిచింది. గత 25 ఏళ్లలో 3.7 మిలియన్ యూనిట్లకు పైగా ఎగుమతి చేసి, మన దేశానికి గణనీయమైన ఫారెక్స్ ను సంపాదించి పెట్టింది. అలాగే ప్రపంచ పటంలో మన దేశానికి మంచి గుర్తింపును తీసుకువచ్చింది.



2024లో హ్యుందాయ్ 1,58,686 వాహనాలను ఎగుమతి చేసినట్టు కంపెనీ తెలిపింది. అలాగే ఆఫ్రికాకు ఒక మిలియన్ వాహనాలను ఎగుమతి చేయడం ద్వారా మైలురాయిని సాధించింది. భారతీయ ఇంజినీరింగ్ పై ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న నమ్మకానికి చిరునామాగా మారింది. ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పీఎల్ఐ), ఫాస్టర్ అడాప్షన్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఆఫ్ హైబ్రీడ్ అండ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ (ఎఫ్ఏఎంఐ) పథకాలు మన దేశంలో వాహనాల ఉత్పత్తి, ఎగుమతుల్లో పెట్టుబడులకు ప్రోత్సాహం అందజేశాయి.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..